# 6

# సైతాను గురించి, దురాత్మలను గురించి క్రైస్తవులేమని నమ్ముచున్నారు

*సైతానుడున్నాడని క్రైస్తవులు నమ్ముతారు.* సైతానువున్నాడు అని నమ్మడమంటే వానియందు "విశ్వాసముంచుచున్నాడని" కాదు. ఎవరైనా "క్రీస్తులో నేను నమ్మిక వుంచుచున్నాను," అని చెబితే అది క్రీస్తువున్నాడని ఆయన ఉనికి పట్ల నమ్మకముంచడమే కాదు క్రీస్తు తనను తప్పక రక్షిస్తాడని కూడ విశ్వాసిస్తున్నాడు అని అర్థం. క్రైస్తవులు రక్షణ కొరకు క్రీస్తునందు విశ్వాసం ఉంచుతారు. యీ విధంగా సాతానుని గూర్చి నమ్మరు. యేసును వెంబడించేవారు సైతానుడు వాని అనుచరులు వున్నారని నమ్ముతారు. సైతానుడు దుష్టుడైయున్నాడు. మానవ జాతికి వాడెంతో నష్టం చేస్తున్నాడు. ఈ విషయాలన్ని ఈ ఆలోచనలన్ని ఎవరైనా సరే ఎందుకు నమ్మాలి? ఎందుకంటే బైబిలు తెలియజేస్తున్నందువల్ల సుమా!

సైతాను గురించి ప్రజలకు కొన్ని వింతైన అవగాహనలు కలవు. వాడు నరకానికి నాయకుడని చిత్రీకరించబడుతున్నాడు. వాడు ఎఱ్ఱని దుస్తులు ధరిస్తాడు అని వాడికి కొమ్ములు తోక వుంటాయి అని ఆ తోక చివర బాణంగుర్తు వాడి చేతిలో ఒక యినుపకడ్డీ దాంట్లోకి పంపబడిన ప్రజలను నానా యాతనలు పెడుతుంటాడని వూహ చిత్రాలను గీసుకుంటుంటారు. "చాలామంది వాడు 'బూచివాడని' 'పాత పండుముసలోడని' "[1] భయాలు కల్పిస్తుంటారు. సైతానుకు కూడా వాన్ని ఆరాధించేవారున్నారు. కొంతమంది క్రైస్తవులమని చెప్పుకునే వారు సైతం సైతానుతో చేయి కల్పుచున్నారు. కొంతమంది అసలు వాని గురించి మాట్లాడనే మాట్లాడరు. వాని వూసెత్తడానికి యిష్టపడరు. లేఖనభాగాల ప్రేరణను అంగీకరించనివారు వాని ఉనికినే శంకిస్తారు. సైతాను గురించి, వాని సహచరులను గురించి బైబిలేమి బోధిస్తుంది?

### వాని గురించిన నిజము (వాస్తవాలు)

సైతానున్నాడన్న విషయాన్ని బైబిలు స్పష్టంచేస్తుంది. లేఖనాలు కూడా ఉద్ఘాటిస్తున్నాయి. అతడేదో వ్యక్తిత్వం లేని ఏదో ఒక శక్తి కాదు, కాని వానితో పనిచేస్తున్న దురాత్మలు అసమాన్యమైన ఆత్మీయ వ్యక్తులు. వారు ఎక్కడా లేని జ్ఞానంగల స్వభావ లక్షణాలను ప్రదర్శిస్తారు. వారికి తెలుసుకోవడం, గ్రహించడం, ఆలోచించడం, మాట్లాడడం, నటించడం, లాంటి సామర్థ్యాలున్నాయి.

బైబిల్లో, సైతానుడు అనేక రకములుగా ప్రస్తావించబడినాడు అతడు "సైతాను" అని పిలువబడినాడు (Gk.: *diabolos*), అనగా "దూషకుడు" (మత్తయి 4:1) అని అర్థం. అతడు "సైతాను" అని పిలువబడుచున్నాడు (Gk.: *Satanas*), అనగా "విరోధి" అని అర్థము. ఇది సైతానుని వ్యక్తిగత నామం అని నిర్ధారించబడింది (1 దినవృత్తాంతములు 21:1; జెకర్యా 3:1; యోబు 1:7; మత్తయి 4:10; లూకా 10:18; 22:31 చూడుము). అతడు మన

విరోధి (1 పేతురు 5:8). అతడు "బయెల్జెబూలని" పిలువబడినాడు (మత్తయి 10:25; "బయెల్జెబూలని" KJV), సర్పము మరియు ఘటసర్పము అని కూడ పిలువబడినాడు (ప్రకటన 12:9).[2]

అసలు ఈ సైతాను యొక్క ఉనికి ఎక్కడ ప్రారంభమైంది? బైబిలు చెప్పడం లేదు. రెండు వాస్తవాలున్నాయి: దేవునితో పాటు ఒక సమయంలో కలిసియుండ వచ్చు అని లేదా అతడు సృష్టించబడినాడని. అతడు దేవునితో కలసి నిత్యమూ ఉనికిలో యున్నాడనుట అబద్ధం. అలావుండ లేదు. అలా అయినట్లయితే, అతణ్ణి దేవునితో సమానం చేయలేము. ఈ వాదాన్ని మనం నిరాకరించాలి. దేవుడొక్కడే నిత్యమైనవాడు. మంచి చెడులు ఎదురెదురుశక్తులుగా నిలబడలేదు. అందువల్ల సైతానుడు సృష్టించబడినవాడు.

సైతానుడు గనకు సృష్టింపబడినవాడైనట్లయితే, అతడు చెడ్డవానిగానైనా సృష్టింపబడియుంటాడు లేదా మంచి వాడుగానైనా సృష్టించబడి, తరువాత చెడ్డవాడైనాడు. మంచి దేవుడనబడినవాడు చెడ్డ దుష్టవ్యక్తిని సృష్టించడం అసంభవం. అందుకె బైబిలు ఏమి చెబుతుందంటే, "దేవుడు తాను చేసినది యావత్తును చూచినప్పుడు అది చాలమంచిదిగ నుండెను" (ఆదికాండము 1:31ఎ). అందువల్ల సైతానుడొక మంచివ్యక్తిగా సృష్టించబడినాడని, తర్వాత దుష్టునిగా మారినాడనే చెప్పవచ్చు.

ఆచారపరంగా, క్రైస్తవులు నమ్మేదేమంటే సైతానుడు ఒక పడిపోయిన దేవదూతయని. యూదా 6 మరియు 2 పేతురు 2:4 ఈ రెండు వాక్య భాగాలు దేవదూతలు పాపం చేయడం వల్ల పరలోకం నుండి త్రోసి వేయబడినారని ప్రకటన 12:9లో, "అపవాది పడద్రోయ బడినాడని" చెప్పబడింది. అది సైతానునుద్దేశించి చెప్పబడినది. అదే సైతానునికి ప్రారంభం (యెషయా 14:12–15 కూడా చూడుము) అతడి గర్వం గురించి శిక్షార్హునిగా తయారవడం గురించి (1 తిమోతి 3:6) చూడగలం. పరలోకంలో దేవదూతగా వుంటా తిరుగుబాటు చేసినందున సైతానుగా శిక్షింపబడినాడని.

దేవుడు సృష్టించిన దూతలు బహుశా ఆయనపై తిరుగుబాటు చేశారేమో అనిపిస్తుంది, అదంతా కేవలం గర్వంవలన జరిగింది. వారి "నివాస స్థలాన్ని" వారు కాపాడుకో లేక పోయారు, వారి పరిధిలో వారు నిలువ బడలేక పోయారు (యూదా 6). దేవుని సింహాసనాన్నే తిరుగుబాటున నడిపించిన ప్రధానమైన దూత చివరకు సైతానుగా తయారైనాడు. దేవాధి దేవుడు అతణ్ణి అతని సమూహాన్ని పరలోకం నుండి పడద్రోశాడు. వారిని నిత్య శిక్షకు నెట్టి వేశాడు. ఆ విధంగా పడద్రోయబడిన ప్రధాన దూత సైతానుడుగా వాడి అనుచరులంతా దుష్టశక్తులుగా తయారయ్యారు.

### వాడి స్వభావమే దుష్టత్వానికి నాంది, ఉనికికి కారణం

యోహాను ఈ విధంగా రాస్తున్నాడు, "అపవాది మొదటినుండి పాపము చేయుచున్నాడు గనుక పాపము చేయువాడు అపవాది సంబంధి" (1 యోహాను 3:8ఎ). యేసు తన శత్రువులైన కొందరితో యిలా అన్నాడు,

> మీరు మీ తండ్రియగు అపవాది సంబంధులు; మీ తండ్రి దురాశలు నెరవేర్చ గోరుచున్నారు.

> ఆదినుండి వాడు నరహంతకుడైయుండి సత్యమందు నిలిచినవాడు కాడు; వానియందు సత్యమేలేదు; వాడు అబద్ధమాడునప్పుడు తన స్వభావము అనుసరించియే మాటలాడును వాడు అబద్ధికుడును; అబద్ధమునకు జనకుడునై యున్నాడు (యోహాను 8:44).

సైతానుడంటె మనమేదో వేళాకోళంగా నవ్వుకోవచ్చుకాని, అలా నవ్వులాటకు ఎలాంటి ఆస్కారం లేదు. ఇంత పనికిమాలినవాడు, భయంకరమైన మోసగాడు, యింతవరకు ఎవడూ లేడు.

### మన బద్ధశత్రువుగా వాడు చేస్తున్న పని

గోదుములు గురుగులు అనే ఉపమానంలో (మత్తయి 13:38, 39) యితడి మోసం గమనించ తగినది. గోదుమ పోలంలో గురుగులు విత్తిన సైతాను వీడే. పేతురు యిలా అంటున్నాడు, "నిబ్బరమైన బుద్ధిగలవారై మెలకువగా ఉండుడి మీ విరోధియైన అపవాది గర్జించు సింహమువలె ఎవరిని మ్రింగుదునా అని వెదకుచు తిరుగుచున్నాడు" (1 పేతురు 5:8).

పాపం చేయడానికి ప్రజలను ప్రేరేపిస్తున్నాడు. సైతానుడు యేసును కూడ అరణ్యంలో శోధించినాడు (మత్తయి 4:1–11; మార్కు 1:12, 13; లూకా 4:1–13 చూడుము). యేసును పట్టించే ఆలోచన "ఆయనను అప్పగింపవలెనని సీమోను కుమారుడగు ఇస్కరియోతు యూదా హృదయములో అపవాది ఇంతకుముందు ఆలోచన పుట్టించియుండెను" (యోహాను 13:2; లూకా 22:3 చూడుము), మరియు పేతురు విషయంలో కూడ "సీమోనూ, సీమోనూ, ఇదిగో సాతాను మిమ్మును పట్టి గోదుమలవలె జల్లించుటకు మిమ్మును కోరుకొనెను" (లూకా 22:31, 32 చూడుము). కోపాన్ని గుండెల్లో దాచుకోవడం అంటె "సైతానుకు ఒక అవకాశం" యివ్వడంలాంటిది (ఎఫెసీయులకు 4:27). ప్రజలు సువార్తకు పెడచెవి పెట్టినప్పుడు నమ్మి వారు రక్షణ పొందకుండునట్లు సైతానుడు "వచ్చి వారి హృదయములో నుండి వాక్యమెత్తికొని పోవును" (లూకా 8:12).

### తన ఉద్దేశాన్ని నెరవేర్చుకోడానికి వాడు వాడుకునే మోసం

సైతానుడు అమాయకుడేమికాదు. పాపాన్ని ఎంతో ఆకర్షణీయంగా చిత్రికరించడం వాడికి భాగా తెలుసు. పాపం చేసేవాణ్ణి ఆనంద పరవశుణ్ణి చేసేటంతగా మభ్యపెట్టేస్తాడు సైతానుడు. ఏదేనువనంలో దేవుని సందేశంలోని ఒక్క పదాన్ని తికమక చేసి మార్చివేశాడు. "మీరు ... చావనే చావరు" అని సైతాను చెప్పాడు (ఆదికాండము 3:3, 4). దేవుని ఉద్దేశాల గురించి అతను అనేక రీతులుగా దారి మళ్ళించే ప్రయత్నం చేశాడు. మనుష్యులతో తనశక్తిని జ్ఞానాన్ని పంచు కోడానికి దేవునికిష్టం లేదు. అటువంటి దేవునిలో ఎంత అసూయవుంది అంటూ సైతాను చెప్పుతున్నట్టు అనిపిస్తుంది (ఆదికాండము 3:5). నిషేదింపబడిన ఫలాన్ని తినడం లోవున్న మేళ్లను గురించి వర్ణించాడు. ("ఆ వృక్షము ఆహారమునకు మంచిదియు," "కన్నులకు అందమైనదియు," "వివేకమిచ్చు రమ్యమైనదియునై," యుండుట చూచినప్పుడు; ఆదికాండము 3:5, 6ఎ.) సైతాను ద్వారా హవ్వ మోసగించబడినది (2 కొరింథీయులకు 11:3; 1 తిమోతి 2:14), హవ్వ తను తిన్నది గాక ఆ పండును ఆదామునకిచ్చి పాపాన్ని

చేయించింది (ఆదికాండము 3:6బి), తద్వారా భయంకరమైన పరిణామమును ఎదుర్కొవలసి వచ్చింది.

సైతాను ఈ రోజున కూడా అదే మోసాన్ని కొనసాగిస్తున్నాడు; అతడు "... తానే వెలుగు దూత వేషము ధరించుకొనుచున్నాడు" (2 కొరింథీయులకు 11:4) మరియు "దయ్యముల బోధను" (1 తిమోతి 4:1) బోధిస్తున్నాడు. తనకోసం శిష్యులను సంపాదించుకునే ప్రయత్నంలో యున్నాడు. అందువల్ల "అపవాది తంత్రముల" విషయం (ఎఫెసీయులకు 6:11) జాగ్రత్తగా వుండండి అంటు క్రైస్తవులకు హెచ్చరిక నిస్తుంది క్రొత్త నిబంధన. సైతానుడు "చెరపడతాడు" జాగ్రత్త అని కూడ హెచ్చరిస్తుంది (2 తిమోతి 2:26).

సైతానుడు తన అసలైన రంగులతో వచ్చి మనలను పాపం చేయాలని అడిగితే మనం శోధనలో పడేవారము కాదు. దానికి మారుగా, సైతాను ఆకర్షణీయమైన మోసకరమైన విధానంలో శోధించడానికి పనిగట్టుకొని మనలను అనేక రీతులుగా మోసగించుచున్నాడు.

## పరిమితితో కూడిన వాని శక్తి

సైతానుడు శక్తిమంతుడు. యోబు గ్రంథంలో, సైతానుడు అనేక దుష్టశక్తులను, వ్యక్తులను రోగాన్ని యింకాయింకా అనేక కుతంత్రాలు చేయడం జరిగింది. సైతాను శక్తిని గురించి బైబిల్ కూడ యిలా స్పష్టం చేస్తుంది, "లోకమంతయు దుష్టునియందున్నదనియు" (1 యోహాను 5:18, 19). అంతేగాక "సర్వలోకమును మోసపుచ్చువాడు" ప్రకటన 12:9 అని యింకా స్పష్టంగా నిర్ధారించబడింది.

ఎలాగైనా, సైతాను శక్తి అంతంత మాత్రమే అంతరించి పోవునది. దేవుడే (సర్వశక్తిమంతుడు), ఆయన (సర్వాంతర్యామి), మరియు (సర్వ జ్ఞానియైయున్నాడు); సైతాను మాత్రం కాదు. వానికి భవిష్యత్ గురించి తెలియదు, లేదా ప్రజలయొక్క మనస్సుల్లోని ఆలోచనలు తెలియదు.[3] కొందరు వ్యక్తులను శోధించడానికి సైతానుకు దేవుడు అనుమతినిస్తాడు గాని, వాడి శక్తికి కొంత పరిమితియున్నది. పౌలు యిలా అన్నాడు "సాధారణముగా మనుష్యులకు కలుగు శోధనతప్ప మరి ఏదియు మీకు సంభవింపలేదు" (1 కొరింథీయులకు 10:13). వ్యక్తులను ఎంతవరకు వాడు శోధిస్తాడో అన్న వాస్తవాన్ని మనం యోబు గ్రంథం ద్వారా గ్రహించగలం. సైతాను యొక్క శోధనలను జయించే శక్తిసామర్థ్యం క్రైస్తవులకున్నది. "అపవాదికి చోటివ్వకుడి" అంటూ సహోదరులకు పౌలు సలహాయిస్తున్నాడు (ఎఫెసీయులకు 4:27) మరియ అపవాది కుతంత్రములను ఎదిరించుటకు శక్తిమంతులగునట్లు అంటూ ఆర్థిస్తున్నాడు (ఎఫెసీయులకు 6:11). "అపవాదిని ఎదిరించుడి, అప్పుడు వాడు మీ యొద్దనుండి పారిపోవును" (యాకోబు 4:7) యాకోబు అంటున్నాడు.

అలా చేయడానికి సైతానుడు నన్ను చేశాడు అంటూ కొందరంటుంటారు, వాస్తవానికి చెప్పాలంటే మనం ఏదైనా పాపం చేయడానికి సైతానుడు మనలనేమి నడిపించడు, వాడు అందుకు కారణం కాదు. పాపం చేయడానికి ఎంతగానో శోధిస్తాడు, కాని పాపం చేసేలా మాత్రం చేయడు సుమా! అందువల్ల మనం పాపం చేశామంటే కేవలం మన శరీర స్వకీయ దురాశలు తీర్చుకోడానికి చేస్తాము. సైతాను శోధనకు లొంగిపోవడం దానికి కారణం (యాకోబు 1:13, 14).

ఈ సైతాను ప్రభావం నుండి క్రైస్తవులు బైట పడేదేలా? మొట్టమొదటిగా వాడి శక్తి

పరిమితి ఎంతో గ్రహించాలి. ప్రజలద్వారా పరిస్థితుల ద్వారా వాడు మనలను శోధించడానికి చూస్తుంటాడో వాటి గురించి మనం మెళుకువ కల్గియుండాలి. తర్వాత మనం నిత్యం శోధనకులోనయ్యే స్వభావంగలవారమని గుర్తుంచుకోవాలి. మనం దేవుని వాక్యాన్ని హృదయంలో దాచిపెట్టుకోవాలి. అప్పడే యేసు “ఈ విధంగా వ్రాయబడియున్నది” అంటూ చెప్పినట్లు, మనం శోధింపబడినప్పుడు చెప్పగలం. మూడవదిగా, “దేవుడిచ్చు సర్వాంగ కవచాన్ని ధరించుకొని మనలను మనం కాపాడుకోగలము” (ఎఫెసీయులకు 6:10-17 చూడుము) ఆవిధంగా చెయడం ద్వారా “సైతానుని తంత్రాలను ఎదుర్కొనుటకు సమర్థులం కాగలము, స్థిరంగా నిలువబడగలము.” నాల్గవదిగా, సైతానుడు మోసగాడన్న సంగతి మర్చిపోకుండ సత్యమేంటో అబద్ధమేమిటో వాటి మధ్య తేడాను గ్రహించుకొవాలి. ఐదవదిగా, ప్రార్థన ద్వారా ప్రభువు సహాయాన్ని వేడుకోవాలి. ఆయన సహాయంతోనే మనం విజయం పొందగలము “మీలో వున్నావాడు లోకములో వున్న వానికంటే గొప్పవాడు” (1 యోహాను 4:4బి). చివరిగా “అపవాదిని ఎదిరించుటకు” మనం సంసిద్ధులమై యుండగలం (యాకోబు 4:7). మనం వాడి భారినుండి తప్పించుకొందుము గాక! దేవుని చిత్తాన్ని జరిగించాలి అన్న నిశ్చయత మనము కల్గియుందుము గాక! మనం శక్తిమంతులమై ఉండుటకు దేవుడు మనకు సహాయం చేస్తాడు అన్న నిశ్చయతతో ఉన్నప్పుడు శత్రువును జయించగలం సుమా!

## సైతానుగాడి సమూహాలు

సైతానుకు సహకరించే పెద్ద “సైతాను సముహాం” వున్నది. దాన్ని గ్రీకు భాషలో (Gk.: *daimōnia*),[4] వీరినే “అపవిత్రాత్మలు,” “సైతాను దూతలు” (“వార్తాహారులు” లేదా “ప్రతినిధులు”; అంటూ పిలుస్తారు మత్తయి 25:41). ఈ సైతాను లోక దూరాత్మల సమూహాలను గురించి కొత్త నిబంధన తరచుగా ప్రస్తావిస్తుంది. యేసు దురాత్మలను వెళ్లగొట్టినాడు (మార్కు 1:34; లూకా 4:33-35) మరియు బయల్జెబాల శక్తి ద్వారా, సహాయం ద్వారా దయ్యాలు వెళ్ళగొడుతున్నాడంటూ యేసును ఆయన శత్రువులు నిందించారు (మత్తయి 12:24). ఇలాంటి అద్భుతాలు వారు కూడ చేయగలరంటు తన శిష్యులకు అభయమిచ్చాడు యేసు (మత్తయి 10:1; మార్కు 3:15; 16:17), ఔను వారు చేశారు కూడ (లూకా 10:17; అపొస్తలుల కార్యములు 8:7; 16:18; 19:12). “దయ్యములు నమ్మి వణకుచున్నవి” అని అంటున్నాడు యాకోబు (యాకోబు 2:19).

ఇప్పుడు దయ్యాలు పనిచేస్తున్నాయా? ఎందుకు చేయడంలేదు చేస్తున్నాయి, కాని కొత్తనిబంధన దినాల్లో చేసినంతగా చేయడంలేదు, మొదట శతాబ్దంలో ప్రజల యిష్టానికి వ్యతిరేకంగా దయ్యాలు ఆవరించేవి. ఆ దయ్యాలు వదలగొట్టడానికి అపొస్తలులకు శక్తి అనుగ్రహించబడింది కాని ఎప్పుడైతే యేసు సిలువపై మరణించాడో “మరియు అపరాధములవలను, శరీరమందు సున్నతిపొందక యుండుటవలనను, మీరు మృతులై యుండగా, దేవుడు వ్రాతరూపకమైన ఆజ్ఞలవలన మనమీద ఋణముగాను మనకు విరోధముగానుండిన పత్రమును మేకులతో సిలువకు కొట్టి, దానిమీది చేవ్రాతను తుడిచివేసి, మనకు అడ్డములేకుండ దానిని ఎత్తివేసి మన అపరాధములనన్నిటిని క్షమించి, ఆయనతో కూడ మిమ్మును జీవింపచేసెను; ...” (కొలొస్సయులకు 2:14, 15; హెబ్రీయులకు 2:14 చూడుము). యేసు సిలువ వేయబడాలని సైతానుడు కోరుకొన్నాడు (అపొస్తలుల

కార్యములు 2:23), ఈ విధంగా చేయడం ద్వారా దేవునిపై విజయాన్ని సాధించగలనని నమ్ముకంతోవున్నాడు. కాని క్రీస్తే సైతానును జయించాడు. క్రీస్తు మరణంవల్ల సైతాను శక్తి వ్యర్థం చేయబడింది. యిక దురాత్మలు ప్రజలను ఆవరించడం అనేదానికే అంతమయింది సుమా!

ఈ రోజుల్లో దయ్యాలు ఎవరిని పట్టుకొవడం లేదు లేక ఆవరించడం లేదు. యిక వాటిని వెళ్లగొట్టే అధికారం కూడ ఎవరికి యివ్వబడలేదు. అయినప్పటికి దురాత్మలు యిప్పిటికి వునికిలోనే వున్నారు. వారి యజమాని తన ఉద్దేశాలను నెరవేర్చుకోడానికి సహకరిస్తున్నాడు. తప్పు చేయడానికి ప్రజలకు నేర్పిస్తున్నాడు, కాని వారు దుష్టత్వం జరిగించేలా వారికి వత్తిడి కలిగించలేడు.

సాతాను యొక్క పని చేయడానికి మనుష్యులకూడ ముందుకు రావచ్చు. ఉదాహరణకు పేతురు యేసును సిలువకు వెళ్ళవద్దని కోరుకున్నాడు, అంటే యేసు తన విమోచనా కార్యాన్ని కొనసాగించకుండ చేయడానికి యేసును శోధించినట్లే, పేతురు సైతానుకు సైడ్ చేయడం చూచి యేసు అతనితో యిలా అన్నాడు “సైతానా నా వెనుకకు పొమ్ము” (మత్తయి 16:23). ఏ వ్యక్తియైనా సరే సైతాను పనిని చేస్తుంటే మరియు వాని అడుగుజాడలలో నడుస్తుంటే అట్టి వారిని “సైతాను” లేక దయ్యపు బిడ్డ అని అంటారు (యోహాను 6:70; 8:44; 1 యోహాను 3:8, 10 చూడుము). మనం తప్పు చేయడానికెవరు మనలను ప్రోస్తాహించినా అంటె – యేసు క్రీస్తు కాలములో పేతురు చేస్తున్నట్లు – చేసేవాడు సైతాను.

## అతని అంతిమ గమ్యం నరకం

“అపవాదికిని వాని దూతలకును” (మత్తయి 25:41) నరకం సిద్ధంచేయి బడిందంటూ యేసు అన్నాడు. ప్రకటన గ్రంథం చివరి భాగంలో గొప్ప కలహం జరిగినట్లు చూస్తున్నాం. అపవాది బలగంతో దేవుని శక్తికి మధ్య జరిగిన పోరాటం “వారిని మోసపరచిన అపవాది అగ్ని గంధకములుగల గుండములో పడవేయబడెను. అచ్చట ఆ క్రూరమృగమును అబద్ధ ప్రవక్తయు ఉన్నారు; వారు యుగయుగములు రాత్రింబగళ్లు బాధింపబడుదురు” (ప్రకటన 20:10). వాడు నరకంలో భయంకరమైన వేదనను భరించవలెను. దాంట్లో అపవాది ప్రధానుడు! *పాతాళమునకు అపవాది నాయకుడు. నిత్యంగా వాడు ఖైదీ చేయబడతాడు!*

## ముగింపు

అపవాది వాని దూతలు అనే అంశము మీద బోధలకు క్రైస్తవులు ఎలా స్పందించుచున్నారు? సైతాను అనే వాడున్నాడని మనం గ్రహించాలి, వాడి పన్నాగాలను గురించి గ్రహింపు కలిగి యుండాలి. మన దగ్గరకు రాకుండా వాణ్ణి దూరంగా వుంచడానికి ప్రయత్నించాలి.

మనం రెండు విషయాల గురించి మనం ఆదరణ పొందాలి. మొదటిగా, సైతాను చేత ఓడించబడకుండా చూచుకోవాలి, మనం గనక శోధనలకు లొంగనంతవరకు వాడికి మన మీద ఎలాంటి శక్తి లేదు సుమా! అపవాదికున్న బలగం ఆయుధ సంపత్తి చూచి మనం కూడ గుర్తించుకోవాలి, దేవుడు మన ప్రేమగల తండ్రి, యేసు క్రీస్తు మన ప్రధాన యాజకుడు, పరిశుద్ధాత్ముడు మనలోవుంటు మనలను బలపరుస్తాడు, దేవుని దూతలు పరిచర్యచేస్తారు (హెబ్రీయులకు 1:14). “చిన్న పిల్లలారా మీరు దేవుని సంబంధులు; మీలో ఉన్నవాడు

లోకములో ఉన్నవానికంటే గొప్పవాడు గనుక మీరు వారిని జయించియున్నారు” 1 యోహాను 4:4లోని “వాక్య భాగం ద్వారా ఎంతో ప్రోత్సాహాన్ని పొందాలి.”

రెండవదిగా, అపవాది చివరకు దేవుని ద్వారా ఓడింపబడి నరకంలోకి త్రోయబడతాడు సైతానునియొక్క ఘోరమైన అంతాన్ని వాడు మండుచున్న అగ్నిగుండములో నిత్యంగా పడ త్రోయబడి నాశనమవుతాడన్న వాస్తవాన్ని బట్టి మనం ఎంతగానో ఆనందిద్దాం.

---

సూచనలు

[1]J. J. Turner, “The Devil Made Me Do It,” *Firm Foundation* 88 (9 November 1971): 712. [2]అతడు “ఈ లోకాధికారియని” కూడా పిలువబడుచున్నాడు (యోహాను 12:31; 16:11; 14:30 చూడండి). “వాయుమండల సంబంధమైన అధిపతి” (ఎఫెసీయులకు 2:2) మరియు “దుష్టుడు” (మత్తయి 13:19; 1 యోహాను 2:13). దానికి తోడు, “ఈ యుగ సంబంధమైన దేవత” అంటు 2 కొరింథీయులకు 4:4లో చెప్పబడింది. [3]Wayne Grudem, “Satan and Demons,” *Systematic Theology* (Grand Rapids, Mich.: Zondervan Publishing House, 1994), 415-16. [4]“దయ్యము” లేక “దయ్యములు” అని KJVలో తరుచుగా వాడబడిన పదం *daimōnia* అనే గ్రీకు పదంనుండి తెనిగించబడింది; ఉదాహరణకు మత్తయి 7:22; 9:33, 34; 10:8లను చూడు. “దయ్యం” లేక “దయ్యములు” అని NASB సరిగా తర్జుమా చేసింది.